క్లుప్తంగా

రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : దేశంలోని ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందించిన ఆయన మాట్లాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజు పిలుపు మేరకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బాలు, నరేష్, రాము, శ్రీనివాస్, కుమారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : దిర్శనపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్‌కుమార్ మంగళవానం తెలిపారు. 11కేవీ విద్యుత్ లైన్‌లోని సమస్యలను గుర్తించడం, చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా కిరణ్, కోశాధికారిగా జోగు సరళ, కార్యదర్శిగా కేతిరెడ్డి మంగ, మీడియా కన్వీనర్‌గా మహ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ ఎన్నికయ్యారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత అభిషేక్‌రెడ్డి

నూతనకల్ : వెంకెపల్లిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సామ అభిషేక్‌రెడ్డి రూ. లక్ష 116లను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆ నగదును మంగళవారం ఆయన దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

5న సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమేష్‌చారి ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



యాదగిరిని సన్మానిస్తున్న కళాకారులు

ఆత్మకూర్ (ఎస్) : ప్రాచీన కళలను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాల్సిన అవసరం ఉందని జాతీయ బంగారు నంది అవార్డు గ్రహీత యాదగిరి కోరారు. ఆదర్శ కళా నిలయం హైదరాబాద్ వారిచే 2023 జాతీయ బంగారు నంది అవార్డు గెలుచుకున్న భాషపల్లి యాదగిరిని నెమ్మికల్ గ్రామంలో కళాకారులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, ఏలే నారాయణ, బెల్లంకొండ యాదగిరి, వేల్పుల వెంకన్న, పందిరి కృష్ణారెడ్డి, బొల్లెపాక సైదులు, అద్దంకి ఆశీర్వాదం, పెరం బాలస్వామి ముత్తయ్య, జలగం సైదులు, పేర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

భానుపురి : శ్రీ అయ్యప్పస్వామి జన్మదినమైన ఉత్తర పాల్గుణ నక్షత్రం సందర్భంగా శ్రీ అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం అయ్యప్ప భక్తుడు మరిపెద్ది శేఖర్ బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులు పైడిమరి కేశవులు, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు మారం సాయి, వెంకటేశ్వరరావు, రాజశేఖర్, మిరియాల సంపత్, దొడ్డ మహేందర్ రెడ్డి, తన్నీరు వాసుదేవ్, తూర్పు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

విజిలెన్స్ కమిటీల జాడేదీ..

- రేషన్, అంగన్‌వాడీ కేంద్రాలపై కొరవడిన పర్యవేక్షణ
- బియ్యం పంపిణీ, పౌష్టికాహారం నాణ్యతపై నిఘా కరువు

నూతనకల్ : రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం, అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంపై పర్యవేక్షణకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉండాల్సిన విజిలెన్స్ కమిటీల జాడే లేదు. విజిలెన్స్ కమిటీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి బియ్యం పంపిణీ, పౌష్టికాహారం నాణ్యత తదితర అంశాలపై చర్చించాల్సి ఉంటుంది. వాటిల్లో ఏమైనా లోపాలు ఉంటే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత గతంలో ఉన్న ఆహార సలహా సంఘాలను రద్దు చేసి విజిలెన్స్ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పటి వరకు ఏ స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. మండలంలోని 18 రేషన్ దుకాణాల ద్వారా 17 గ్రామ పంచాయతీల పరిధిలోని లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీలపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం, మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం కూడా నాణ్యమైనవి సరఫరా కానప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు.



తహసీల్దార్ కార్యాలయం

కమిటీలు ఇలా..

జిల్లా స్థాయి కమిటీలకు కలెక్టర్, డివిజన్ స్థాయిలకు ఆర్డీఓ, మండల స్థాయి కమిటీకి తహసీల్దార్‌లు, ఎంపీపీ చైర్మన్‌లుగా ఉంటారు. దీంతో పాటు జెడ్పీటీసీతో పాటు ముగ్గురు మహిళా ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ, వ్యవసాయ అధికారి, ఇద్దరు ఉపాధ్యాయులు, ఇద్దరు రేషన్ డీలర్లు, రాజకీయ పార్టీల నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. కానీ ఆ కమిటీలు లేకపోవడంతో ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ కరువైంది. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, పౌరులకు అందిస్తున్న బియ్యం, పౌష్టికాహారం నాణ్యమైనవిగా ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

కమిటీలు వేయలేదు



మండలంలో ఇప్పటి వరకు విజిలెన్స్ కమిటీలు వేయలేదు. గతంలో కార్డుల ద్వారా బియ్యం పంపిణీ చేయడంతో అవకతవకలకు అవకాశం ఉండేది. ప్రస్తుతం ఆన్‌లైన్ విధానం ద్వారా పంపిణీ జరగడంతో ఎలాంటి లోపాలు లేవు. దుకాణాలపై నిఘా పెంచి పంపిణీ వ్యవస్థను మెరుగుపరుస్తాం. ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తే గ్రామస్థాయిలో కమిటీలు వేస్తాం.

– ఎండీ జమీరుద్దీన్, తహసీల్దార్

అవినీతిపై విచారణ జరపాలి

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో దళిత బంధులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరపాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న కోరారు. మంగళవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కమీషన్ల పేరుతో దోచుకున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన దగ్గర ఉందని తెలిపారని, ఆ చిట్టాను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. దళిత బంధుపై విచారణ జరపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.



మాట్లాడుతున్న ఏపూరి సోమన్న

పోటీ పరీక్షల పుస్తకాల ఆవిష్కరణ

తుంగతుర్తి : పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి వచ్చిన గ్రూప్–1, 2, 3, 4, గురుకుల టీచర్స్‌లకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు ఎంవీ రంగారావు, పులిపంపుల సోమయ్య, వహీద్, అఖిల్, శ్యామ్‌సుందర్, ఎల్లయ్య, వెంకటేష్, వెంకన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి గ్రంథాలయంలో గ్రూప్స్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న చైర్మన్ రమేష్

రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యం



చీదెళ్లలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, తదితరులు

పెన్‌పహాడ్ : ప్రజలందరికీ రక్షిత మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. చీదెళ్ల గ్రామంలో రూ.5లక్షలతో నీటి శుద్ధిప్లాంట్‌కు మరమ్మతులు చేయించగా మంగళవారం ఆయన ఆ ప్లాంట్‌ను పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడంపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. శుద్ధి చేసిన జలాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతరెడ్డి, వెంకట్రావు, కొండమీది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

మద్దిరాల : పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మేడే వారోత్సవాల్లో భాగంగా సీపీఎం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, వీరయ్య, రాములు, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



సీపీఎం జెండా ఆవిష్కరిస్తున్న యాదగిరిరావు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



పెన్‌పహాడ్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



చివ్వెంలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, తదితరులు



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మల పెన్‌పహాడ్‌లో ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యానికి త్వరితగతిన కాంటాలు వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లర్లతో కుమ్మక్కై కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారని ఆయన ఆరోపించారు. అకాల వర్షాలతో తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో వసతులు కల్పించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలిగంటి వీరేంద్ర, చల్లమళ్ల నర్సింహ, రంగినేని విజయ్‌కుమార్, చామకూరి వెంకటేష్, తాళ్లపల్లి మధు, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

చివ్వెంల : తడిసి, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వట్టిఖమ్మంపహాడ్, అక్కలదేవిగూడెం, చందుపట్ల గ్రామాల్లోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సెంటర్లలో సరిపడ సిబ్బంది, గన్నీబ్యాగులు, ట్రాన్స్‌పోర్టు సౌకర్యం సరిగా లేదని తెలిపారు. ధాన్యం తూకం వేయడానికి రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అలుగుబెల్లి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడంతో ధాన్యం తడిసిందన్నారు. తక్షణమే ఎలాంటి నిబంధనలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరంచర్ల చంద్రయ్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కంచర్ల నర్సమ్మ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, మండల అధ్యక్షుడు శ్రీను, సహాయ కార్యదర్శి ప్రతాప్, నాయకులు రాములు, నరేష్, లింగయ్య, వెంకన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె



చివ్వెంల : పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలుపుతున్న పటేల్ రమేష్‌రెడ్డి



తుంగతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



పెన్‌పహాడ్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

తిరుమలగిరి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరింది. సమ్మెలో యాకూబ్‌రెడ్డి, నాగరాజు, కిరణ్, సరళ, భీమ్లా, సరిత పాల్గొన్నారు.

తుంగతుర్తి : తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం 5వ రోజుకు చేరింది. సమ్మెలో జేపీఎస్‌లు నోముల జగదీశ్, వెంకటలక్ష్మి, కృష్ణ, నజీర్, భీమారెడ్డి, శ్రీధర్, నవీన్, దత్తు, శ్వేత, శ్రీకాంత్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

పెన్‌పహాడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జేపీఎస్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సతీష్, సంజయ్‌కుమార్, రాజేష్, దివ్యభారతి పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని కార్యదర్శుల నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని జేపీఎస్, ఓపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా మంగళవారం వారు అర్వపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, నారాయణమూర్తి, నెహ్రూ నాయక్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, జ్యోతి, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య, మాధవిక పాల్గొన్నారు.

నూతనకల్ : తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, మధు, ఉమేష్, వినోద, శృతి, సత్యవతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నాగారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మె మంగళవారం ఐదవ రోజుకు చేరింది. ఈ సమ్మెలో జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్, జేపీఎస్‌లు శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించాలి

మద్దిరాల : పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సర్పంచ్‌లు శిలివేరు భవాని లింగరాజు, బొబ్బిలి నర్సమ్మలు అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం 5వ రోజుకు చేరడంతో వారికి అరటిపండ్లను అందజేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రేసు తరుణ్, నాతి రమేష్, గంట మహేష్, మంగ, పుష్ప, లలిత, తేజశ్రీ, రాజు, విజయేందర్, ఉమ, పాక అమృత మల్లు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయంలో ఎదుట చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంల మండల అధ్యడు కొప్పుల బక్కయ్య, బండారు పవన్ కుమార్, మధు, అశోక్, సైదులు, ఆదినారాయణ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. మంగళవారం అడివెంల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ చరణ్, ఆప్తమాలజిస్ట్ వేణు, ఏఎన్ఎం దుర్గమ్మ, అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, సరోజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అడివెంలలో కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్

మద్దిరాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. మంగళవారం గుమ్మడవెల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కన్న వీరన్నగౌడ్, తీగల వెంకన్న గౌడ్, లీగల్ సెల్ నాయకుడు జిలకర్ర చంద్రమౌళి, సర్పంచ్ యాకయ్య, ఉపసర్పంచ్ మురళి, గంగవెల్లి వెంకటనర్సింహారావు, రమేష్, సుమన్, ఎంపీడీఓ సరోజ, వైద్యాధికారి నాగు నాయక్, ఏఎన్ఎంలు జయమ్మ, స్వర్ణలత, యాదగిరి, నవీన్, మంజుల, అమృత, శ్రీదేవి, సుష్మ, సైదులు, నాగార్జున్, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మంచతండాలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ శారదమాన్‌సింగ్, నాయకులు తాటికొండ సీతయ్య, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో వైభవంగా సౌడమ్మ జాతర

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో సౌడమ్మ జాతర కొనసాగుతుంది. ఈ వేడుకల్లో భాగంగా మూడోరోజు మంగళవారం చంద్రపట్నం వేశారు. అలాగే పారువేట కార్యక్రమం, వరదపాశం పోయడం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. అర్వపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామ పల్లె దవాఖాన ఏఎన్ఎం అనంతుల సరస్వతి, ఆశాకార్యకర్తల ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరకు తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయం వద్ద రద్దీగా ఉన్న భక్తులు

కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



గొట్టిపర్తిలో నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్



అర్వపల్లిలోని కొనుగోలు కేంద్రంలో..

తుంగతుర్తి : ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హెచ్చరించారు. మంగళవారం గొట్టిపర్తి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కాంటాలను వెంటనే వేయాలని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. కాంటా అయిన ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో మిల్లులకు తరలించాలన్నారు. ఆయనతో పాటు డీపీఓ పెంటయ్య, ఏపీఎం నర్సయ్య, సీసీలు, రైతులు తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : ధాన్యం కొనుగోళ్లను ముమ్మరం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కోరారు. మంగళవారం అర్వపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వడగళ్లు, అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. వర్షానికి ధాన్యం తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంటాలైన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపాలని నిర్వాహకులు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావునాయక్, తహసీల్దార్ పి. యాదగిరిరెడ్డి, ఏఓ శశిధర్‌రెడ్డి, ఏఈఓ శోభారాణి, సీసీ సుధాకర్, కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

విగ్రహాల ఊరేగింపు

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలో నాభిశిల, అభయాంజనేయస్వామి, ధ్వజస్తంభం, గణపతి, ఒంటి వాహన ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాభిశిల, దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, మోదుగు నర్సిరెడ్డి, ఎడ్ల వెంకట్‌రెడ్డి, మరిపల్లి సంతోష్, జాల సైదులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సంకినేని

చీదెళ్లలో బొడ్రాయి, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన హోమం కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, సైదిరెడ్డి, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, గుర్వయ్య పాల్గొన్నారు.



బొడ్రాయి ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

రైతులను పట్టించుకోని చైర్మన్

భానుపురి : అకాల వర్షాలతో రైతులు అష్ట కష్టాలు పడుతుంటే వారికి భరోసా ఇచ్చి ఆదుకోవడానికి కృషి చేయాల్సిన రైతు సమన్వయ సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ



ఇన్సూరెన్స్ కార్డులు అందిస్తున్న నాయకులు

తుంగతుర్తి : రామన్నగూడెం గ్రామంలో బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గౌడిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు ఇన్సూరెన్స్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు కాంతమ్మ, దీప్లానాయక్, శ్రీను, బద్రు, లింగయ్య, ఈరోజీ, లచ్చిరాం, దేవా పాల్గొన్నారు.

సుందరయ్య శతజయంతి ఉత్సవాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కృష్ణయ్య, వజ్జె వినయ్‌యాదవ్, వజ్జె సైదయ్య, పనస భద్రయ్య, సంపతి వెంకన్న, రమావత్ రాములు, వెంకన్ననాయక్, సుధాకర్, రవి, వెంకులు, నర్సయ్య, సైదులు పాల్గొన్నారు.



రామన్నగూడెంలో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు